THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LIMITED, NO. 46/B

RAJAMAHENDRAVARAM
Ph : 2444083

THE THIRD SCHEDULE (SEE SECTION-29)

Form A

Form of Balance Sheet

Balance Sheet of The Jampeta Co-operative Urban Bank Ltd
Balance Sheet as on 31st March 2023.

(000's omitted)

Particulars	Schedule No.	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
Capital & Liabilities			
Share Capital	1	76,042.70	68,020.20
Reserves And Surplus	2	2,55,869.64	2,15,996.15
Deposits	3	38,20,411.83	34,01,112.15
Borrowings	4	-	-
Other Liabilities & Provisions	5	15,30,593.42	11,78,137.92
Total		**56,82,917.60**	**48,63,266.42**
Assets			
Cash and Balances with Reserve Bank of India	6	31,751.77	41,641.11
Balance With Banks And Money At Call And Short Notice	7	6,52,128.91	5,71,965.63
Investments	8	11,47,803.01	8,11,096.95
Advances	9	23,28,102.20	22,74,639.40
Fixed Assets	10	22,205.98	23,941.14
Other Assets	11	15,00,925.73	11,39,982.19
Total		**56,82,917.60**	**48,63,266.42**
Contingent Liabilities	12	-	-

SCHEDULES FOR BALANCE SHEET

Schedule 1 - Capital

000'S Omitted

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	Authorised Capital		
	10,00,000 Shares Of Rs.100/-Each	1,00,000.00	1,00,000.00
II	Issued, Subscribed, and Paidup Capital	76,042.70	68,020.20
	6,80,202 Shares Of Rs.100/-Each (Previous Year) 7,60,427 Shares Of Rs.100/-Each (Current Year)		
	TOTAL	76,042.70	68,020.20

Schedule 2 - Reserves & Surplus

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	**Statutory Reserve**	**94,419.39**	**73,130.65**
	Opening Balance	73,130.64	58,536.44
	Additions during the year	21,288.75	14,594.21
	Deductions During the year	-	-
II	**Capital Reserve**	-	-
	Opening Balance	-	-
	Additions during the year	-	-
	Deductions During the year	-	-
III	**Share Premium**	-	-
	Opening Balance	-	-
	Additions during the year	-	-
	Deductions During the year	-	-
IV	**Revenue and Other Reserves**	**1,13,818.42**	**82,083.19**
	Opening Balance	82,083.19	64,515.41
	Additions during the year	31,809.93	21,953.90
	Deductions During the year	74.70	4,386.11
V	**Balance of Profit and Loss Account**	**47,631.83**	**60,782.31**
	TOTAL	2,55,869.64	2,15,996.15

Schedule 3 - Deposits

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
A. I	Demand Deposits	6,839.31	3,911.52
	(i) From Banks		
	(ii) From others	6,839.31	3,911.52
II	Savings	4,16,752.08	3,68,032.02
III	Term Deposits	33,96,820.44	30,29,168.60
	(i) From Banks	-	-
	(ii) From others	33,96,820.44	30,29,168.60
	TOTAL	38,20,411.83	34,01,112.15
B.	(i) Deposits of branches in India	38,20,411.83	34,01,112.15
	(ii) Deposits of branches outside India		
	TOTAL	38,20,411.83	34,01,112.15

Schedule 4 - Borrowings

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I.	Borrowings in India	-	-
	(a) Reserve Bank of India	-	-
	(b)Other Banks	-	-
	(c) Other institutions and agencies	-	-
II.	Borrowings Outside India	-	-
	Total (I and II)	-	-

Secured borrowings included in I and II above Rs. Nil

Schedule 5 - Other Liabilities & Provisions

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	Bills payable	-	-
II	Inter-office adjustments (net)	14,57,411.28	11,07,879.37
III	Interests accrued	-	-
IV	Others (including provisions)	73,182.14	70,258.55
	TOTAL	15,30,593.42	11,78,137.92

Schedule 6 - Cash and Balances with Reserve Bank of India

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	**Cash in hand (Including foreign currency notes)**	*31,751.77*	*41,641.11*
II	**Balance with Reserve Bank of India**		
	(i) in Current Account	-	-
	(ii) in other Accounts	-	-
	(a) With banks	-	-
	(b) With other institutions	-	-
	TOTAL	31,751.77	41,641.11

Schedule 7 - Balances with banks and Money at Call and short Notice

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	**In India**		
	(i) Balances with banks		
	(a) In Current Accounts	1,79,392.67	1,33,558.65
	(b) In Other Deposit Accounts	4,72,736.24	4,38,406.99
	(ii) Money at call and short notice	-	-
	(a) with Banks	-	-
	(b)With Other institutions		
	Total (i and ii)	6,52,128.91	5,71,965.63
II	**Outside India**		
	(i) in Current Accounts	-	-
	(ii) in Other Deposit Accounts	-	-
	(iii) Money at call and short notice	-	-
	Total (i,ii and iii)	-	-
	GRAND TOTAL(I+II)	6,52,128.91	5,71,965.63

Schedule 8 - Investments

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	**Investments in India in**		
	(i) Government Securities	11,47,795.41	8,11,089.35
	(ii) Other approved securities	-	-
	(iii) Shares	7.60	7.60
	(iv) Debentures and Bonds	-	-
	(v) Subsidiaries and/or joint ventures	-	-
	(vi) Others (to be specified)	-	-
	TOTAL	11,47,803.01	8,11,096.95
II	**Investments outside India in**		
	(i) Government securities (Including local authoritie	-	-
	(ii) Subsidiaries and/or joint ventures abroad	-	-
	(iii) Other investments (to be specified)	-	-
	TOTAL	-	-
	GRAND TOTAL(I+II)	11,47,803.01	8,11,096.95

Schedule 9 - Advances

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
A	(i) Bills purchased and discounted	-	-
	(ii) Cash credits, overdrafts and loans repayable on d	87,233.17	1,02,010.00
	(iii) Term loans	22,40,869.04	21,72,629.40
	TOTAL	23,28,102.20	22,74,639.40
B	(i) Secured by tangible assets	23,28,102.20	22,74,639.40
	(ii) Covered by Bank/Government Guarantees	-	-
	(iii) Unsecured	-	-
	TOTAL	23,28,102.20	22,74,639.40
C.I	**Advances in India**		
	(i) Priority sectors	15,71,414.21	12,06,256.36
	(ii) Public sector		
	(iii) Banks		
	(iv) Others	7,56,687.99	10,68,383.04
	TOTAL	23,28,102.20	22,74,639.40
C.II	**Advances Outside India**		
	(i) Due from banks	-	-
	(ii) Due from others	-	-
	(a) Bills purchased and discounted	-	-
	(b) Syndicated loans	-	-
	(c) Others	-	-
	TOTAL	-	-
	GRAND TOTAL	23,28,102.20	22,74,639.40

Form B

Form of Profit and Loss Account for the year ended 31st March 2023

	Particulars	Schedule No.	Year Ended on 31-03-2023 (Current Year)	Year Ended on 31-03-2022 (PreviousYear)
I	**Income**			
	Interest Earned	13	3,73,617.19	3,54,340.12
	Other Income	14	11,293.11	10,128.15
	Total		**3,84,910.29**	**3,64,468.27**
II	**Expenditure**			
	Interest Expended	15	2,53,391.09	2,28,384.08
	Operating Expenses	16	63,070.07	46,937.66
	Provisions and Contingencies		20,817.31	28,364.22
	Total		**3,37,278.47**	**3,03,685.96**
III	**Profit/Loss**			
	Net Profit/(Loss) For The Year		47,631.83	60,782.31
	Profit/(Loss) Brought Forward From P.Y		-	-
	GRAND TOTAL		**3,84,910.29**	**3,64,468.27**
IV	**Appropriations**			
	Transfer to Statutory Reserves		11,907.96	21,273.81
	Transfer to Other Reserves		27,220.07	31,809.92
	Transfer to Government/Proposed Dividend		8,503.81	7,698.58
	Balance carried over to Balance Sheet		-	-
	TOTAL		**47,631.83**	**60,782.31**

Schedule 10 - Fixed Assets

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	**Premises**	**5,977.49**	**6,197.56**
	At cost as on 31st March of the preceding year	9,099.00	8,937.58
	Additions during the year	25.55	161.42
	Deductions during the year	-	-
	Depreciation to date	3,147.06	2,901.44
II	**Other Fixed Assets (including furniture and fixtures)**	**16,228.49**	**17,743.58**
	At cost as on 31st March of the preceding year	46,132.41	43,962.18
	Additions during the year	2,771.49	3,127.61
	Deductions during the year	14.06	957.37
	Depreciation to date	32,661.37	28,388.84
	TOTAL (I+II)	22,205.98	23,941.14

Schedule 11 - Other Assets

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	Inter-office adjustment (net)	14,57,423.56	11,07,813.13
II	Interest accrued	16,272.09	11,930.57
III	Tax paid in advance/tax deducted at source	-	-
IV	Stationery and stamps	-	-
V	Non-banking assets acquired in satisfaction of claim	-	-
VI	Others*	27,230.08	20,238.50
	TOTAL	15,00,925.73	11,39,982.19

Schedule 12 - Contingent Liabilities

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	Claims against the bank not acknowledged as debts		
II	Liability for partly paid investments		
III	Liability on account of outstanding forward exchange contracts		
IV	Guarantees given on behalf of constituents (a) In India (b) Outside India		
V	Acceptances, endorsements and other obligations		
VI	Other items for which the bank is contingently liable		
	TOTAL	-	-

SCHEDULES FOR PROFIT & LOSS ACCOUNT

Schedule 13 - Interest Earned

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	Interest/discount on advance/bills	2,70,598.83	2,80,158.71
II	Income on investments	1,03,018.36	74,181.41
III	Interest on balances with Reserve Bank of India and other inter-bank funds	-	-
IV	Others	-	-
	TOTAL	3,73,617.19	3,54,340.12

Schedule 14 - Other Incomes

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	Commission, exchange and brokerage	0.90	2.05
II	Profit on sale of investments	68.80	231.12
	Less : Loss on sale of investments	-	-
III	Profit on revaluation of investments	-	-
	Less : Loss on revaluation of investments	-	-
IV	Profit on sale of land, buildings and other assets	-	-
	Less : Loss on sale of land, buildings and other assets	-	-
V	Profit on exchange transactions	-	-
	Less : Loss on exchange transactions	-	-
VII	Income earned by way of dividends etc. from subsidiaries/companies and/or joint ventures abroad/in India	-	-
VIII	Miscellaneous Income	11,223.40	9,894.95
	TOTAL	11,293.11	10,128.15

Schedule 15 - Interest Expended

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	Interest on Deposits	2,53,391.09	2,28,384.08
II	Interest on Reserve Bank of India/ Inter-back borrowings	-	-
III	Others	-	-
	TOTAL	2,53,391.09	2,28,384.08

Schedule 16 - Operating Expenses

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	Payments To And Provisions For Employees	23,377.48	19,572.16
II	Rent, Taxes And Lighting	3,962.22	2,920.71
III	Priniting & Stationary	844.01	798.00
IV	Advertiesment & Publicity	530.22	110.59
V	Depreciation On Bank'S Property	4,518.16	4,743.68
VI	Director'S Fees, Allowances And Expenses	978.00	946.00
VII	Auditor Fees & Expenses (Including Branch Auditors)	634.15	558.00
VIII	Law Charges	41.11	58.13
IX	Postages, Telegrams, Telephones, Etc.	820.41	443.56
X	Repairs & Maintainence	2,494.49	1,631.14
XI	Insurance	7,089.38	5,297.18
XII	Other Expenditure	17,780.45	9,857.72
	TOTAL	63,070.07	46,937.66

SCHEDULE 17 TOWARDS PROVISIONS & RESERVES

	Particulars	As on 31-03-2023 (Current Year)	As on 31-03-2022 (Previous Year)
I	b) Provisions for Standard Assets	138.21	795.93
II	c) Provision of NPA Principal	1,872.20	-
III	d) Covid Special Provision	-	1,620.52
IV	e) Staff Wage Revision Arrears	-	1,904.71
V	f) Staff Leave Encashment	48.68	465.42
VI	g) Staff Ex-gratia	1,925.64	1,726.07
X	h) Fixed Assets Written off	-	126.01
XXII	Income Tax	16,832.58	21,725.55
	TOTAL	20,817.31	28,364.22

Statutory Auditors' Report for the Year Ended 31st March, 2023

(Under Section 31 of the Banking Regulation Act, 1949 and Rule 59 of Andhra Pradesh Co-operative Societies Rules).

To
The Members,
The Jampeta Co-operative Urban Bank Limited,
Rajamahendravaram.

Report on Financial Statements:

1. We have the accompanying financial statements of **THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LIMITED, RAJAMAHENDRAVARAM** which comprise the Balance Sheet as at March, 2023 and the statements of Profit& Loss account for the year then ended and a summary of significant accounting policies and explanatory information.

Management Responsibility for the Financial Statements:

2. Management is responsible for the preparation of the these financial statements in accordance with **Banking Regulation Act, 1949 and Andhra Pradesh Co-operative Societies Act, 1964** that give a true and fair view of the financial position, financial performance and cash flows of the Bank in accordance with the Accounting Standards issued by Institute of Chartered Accountants of India. This responsibility includes the design, implementation and maintenance of internal control relevant to the preparation of the financial statements that give a true and fair view and are free from material misstatement, whether due to fraud or error.

Auditor's Responsibility:

3. Our responsibility is to express an opinion on these financial statements based on our audit. We have conducted our audit in accordance with the Standards on Auditing issued by the Institute of Chartered Accountants of India. Those Standards require that we comply with ethical requirements and plan and perform the audit to obtain responsible assurance about whether the financial statements are free from material misstatements.
4. An audit involves performing procedures to obtain audit evidence about the amounts and disclosures in the financial statements. The procedures selected depend on the auditor's judgment, including the assessment of the risk of material misstatements of the financial statements, whether due to fraud or error. In making those risk assessments, auditor considers internal control relevant to the banking company's preparation and fair presentation of financial statements in order to design audit procedures that are appropriate in the circumstances. An audit also includes evaluation made by management, as well as evaluation of the overall preparation of the financial statements.
5. We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our opinion.

Opinion:

6. In our opinion and to the best of our information and accordance to the explanations given to us, the said accounts subject to significant accounting policies and notes on accounts forming part of accounts and our comments and observations contained in Audit Memorandum, given all the information as required by Andhra Pradesh Co-operative Societies Act, 1964, and rules made there under, in the manner so required, in conformity with the accounting principles generally accepted in India and gives a true and fair view:-
   I. In the case of Balance Sheet, of the State of Affairs of the Bank as on March 31, 2023;
   II. In the case of Profit and Loss Account of the Profit for year ended as on that date and

Report on Other Legal and Regulatory Requirements:

7. We report that:
   I. We have obtained all the information and explanations, which to the best of our knowledge and belief were necessary for the purpose of our audit;
   II. In our opinion, proper books of accounts as required by the Andhra Pradesh Co-operative Societies Act, 1964, Rule 59 of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 and Bye Law of the Bank have been kept by the Bank, so far as appears from our examination of those books and proper returns adequate for the purpose of audit have been received from the branches and offices of the Banks, not visited by us.
   III. To the best of our knowledge and belief and according to the information and explanations given to us, there is no material impropriety and irregularities in the expenditure or in realization of monies due to the Bank.
   IV. To the best of our information and explanations given to us, the transactions of the Bank, which have come to our notice have been within the competence of the Bank and are in compliance with RBI guidelines, as applicable to Co-operative Banks.
   V. The Balance Sheet and Profit & Loss Account are in agreement with the Books of Account maintained by the Bank.

Sd./- **M/s. Subhash Soni & Associates**
Chartered Accountants
FRN No. 007303c
Sambasiva Rao Gadamsetty
M.No.251198
UDIN: 23251198BGSNYQ6567

Place : Rajamahendravaram
Date : 24.06.2023

(Sd/-)M. Vijaya Pratap	(Sd/-) Bommana Jayakumar	(Sd/-) Kanakam Amarnath	(Sd/-) Mahanthi Lakshmana Rao	(Sd/-) Sambasiva Rao Gadamsetty
Incharge Secretary/C.E.O.	Chairman	Director	Director	Chartered Accountant

ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలు

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

విశాలాంధ్ర - కాజులూరు : ఎవరూ ఎక్కడకూ వెళ్లాల్సిన అవసరం లేకుండానే ప్రజలకు తమ గ్రామ/వార్డు సచివాలయం పరిధిలో ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని..ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం కాజులూరు మండలం, శలపాక గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రేషన్ కార్డులు, కుల, ఆదాయ, సీసీఆర్‌సీ కార్డులు తదితరాలకు సంబంధించి 1,003 మందికి సర్టిఫికెట్లు, పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కులం, మతం, వర్గం, పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హత ఒక్కటే ప్రాతిపదికగా, అత్యంత పారదర్శకంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని..ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా పథకాలు, సేవలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. . కార్యక్రమంలో జెడ్పీటీసీ వి. సుబ్బారావు, ఎంపీపీ ఎం. భారతి మురళి, ఎంపీడీఓ రమేష్, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, ఎంఈవో రత్నరాజు, సర్పంచ్ పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో విశ్వరూప్ పోటీ చేస్తారు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలో మంత్రి విశ్వరూప్ పోటీ చేస్తారు, భారీ మెజారిటీతో గెలుస్తారు అంటూ జిలా ఇంచార్జి మంత్రి జోగి రమేష్ స్పష్టంచేశారు. శుక్రవారం స్థానిక క్షత్రియ పరిషత్‌లో జరిగిన అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జోగి రమేష్ మీడియా తో మాట్లాడారు. ఎంతో సౌమ్యుడైన విశ్వరూప్ ప్రజలకు తలలో నాలుకలా ఉంటూ అభివృద్ధి చేసారని మళ్ళీ ఆయనే పోటీ చేస్తారని భారీ మెజారిటీతో గెలుస్తారన్నారు.

లై డిటెక్టర్ పరీక్షలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - సామర్లకోట : తనపై అవినీతి ఆరోపణలు చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప లై డిటెక్టర్ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్దాపురం నియోజకవర్గం ఇంచార్జ్ దవులూరి దొరబాబు శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో అన్నారు, అవినీతి ఎవరు చేసారో తెల్సుకునేందుకు లై డిటెక్టర్ పరీక్షలకు ఇంకా రెండు రోజుల సమయం మిగిలి ఉందని లై డిటెక్టర్ పరీక్షలకు ఢిల్లీ ల్యాబ్‌తో మాట్లాడటం జరిగిందని ఈ పరీక్షలకు బాండ్ పేపర్ రాసి ఇవ్వాల్సి ఉంటుందని నాది, చినరాజప్పది బాండ్ పేపర్ సిద్ధం చేశానని నేను సంతకం చేస్తున్నానని మీరు కూడా సంతకం చేయాలని దొరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటల సాగుపై సత్య భారతి విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - శంఖవరం : పత్తిపాడు నారుమళ్లగురించి సత్య భారతి పాఠశాల విద్యార్థులకు రైతులు అవగాహన కల్పించారు. శంఖవరం మండలం మండపం గ్రామంలోని ఉప సర్పంచ్ నక్కా మాణిక్యాలు పంట పొలాల్లో తీసుకుని వెళ్లి విద్యార్థులకు నారుమడి తయారీ వేసే విధానం పత్తి సాగుపై రైతులు ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పంటలలో మిత్ర పురుగులు శత్రు పురుగులు ఏ విధంగా ఉంటాయో వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ కోలా చంద్రరావు, పన్నీరు వీరబాబు, రైతులు వెల్లుల వీరబాబు, నక్కా శ్రీను ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జగ్గంపేట డివిజన్ జేఏసీ కన్వీనర్ ఎన్‌వీఎస్ నాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు దశల వారి ఉద్యమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో ధర్నాను డివిజన్ పరిధిలోని ఉద్యోగులు జగ్గంపేట డివిజన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో కూడా అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గానీ, సంస్థ గానీ స్పందించకపోవడంతో దశల వారి ఉద్యమం చేయాలని జేఏసీ నిర్ణయించిందన్నారు. రాష్ట్ర జిల్లా జేఏసీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 31వ తేదీన జగ్గంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధి లోని విద్యుత్ శాఖ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు పాల్గొన్నారు.

కిసాన్ సమృద్ధి యోజనతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన పథకం కింద రైతులకు బహుళ ప్రయోజనాలు కలుగుతున్నాయని బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ అన్నారు. గండేపల్లి మండలం మురారి గ్రామంలో కిసాన్ సమృద్ధి యోజన కేంద్రం వద్ద కాకినాడ కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి వేల కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. 14వ విడత రైతులకు కిసాన్ సమృద్ధి యోజన పథకం కింద ఈరోజు పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ద్వారా రైతులకు వీక్షింప చేశారు. రైతులకు నరేంద్ర మోడీ ఎరువులు ద్వారా అందిస్తున్న రాయితీలను, నగదు బదిలీ తదితర విషయాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కామినేని జయశ్రీ, కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఏరియా మేనేజర్ రాజేష్, మండల వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి, మండలంలోని బిజెపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నందనవనం

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నన్నయ నందనవనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఉమర్ ఆలీషా, వీసీ ఆచార్య కె. పద్మరాజు హాజరై విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. విశ్వవిద్యాలయ అధికారులు, ట్రస్ట్ సభ్యులు మొక్కలు నాటి వాటి పర్యవేక్షణ బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కె.పద్మరాజు ఆహ్వానం మేరకు మొక్కలు నాటి రెండు సంవత్సరాలలో నన్నయను నందనవనంగా తీర్చిదిద్దుతామని అన్నారు. వీసీ ఆచార్య మాట్లాడుతూ నా మొక్క నా శ్వాస అనే పేరుతో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసించారు.

చిన్నపాటి వర్షానికే కొమరగిరి ఇళ్ల స్థలాలు మునక



విశాలాంధ్ర - కాకినాడ : పేదవాడికి ఇళ్ల స్థలాల పేరుతో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కోట్ల రూపాయలు దోచుకొని కాకినాడ నగర ప్రజలను నట్టేట ముంచారని కాకినాడ సిటీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. యు కొత్తపల్లి మండలం కొమరగిరి ప్రాంతంలో కాకినాడ నగర ప్రజలకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను శుక్రవారం కొండబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తన స్వార్థ ప్రయోజనాలు కోసం పేదోడి పేరుతో కోట్ల రూపాయలు దోచుకోవడానికి కాకినాడ నగర ప్రజలకు 18 కిలోమీటర్ల దూరంలో కొమరగిరిలో ఇళ్ల స్థలాలను ఇచ్చి లబ్ధిదారులను నట్టేట ముంచారని అన్నారు. చిన్నపాటి వర్షానికే కొమరగిరి కాలనీ ముంపుకు గురవుతోందని, నిర్మాణాలు చేపడుతున్నారని, మరోపక్క సముద్రపు కెరటాలు ఎగిసిపడి రహదారులు సైతం కోతకు గురవుతున్న విషయం తెలిసి కూడా ద్వారంపూడి తన స్వలాభం కోసం కొమరగిరిలో భూములు తీసుకుని మెరకు పనుల పేరుతో పెద్దాపురంలోని ప్రభుత్వ కొండలను తవ్వి ఫిల్లింగ్ చేసి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారన్నారు. కాకినాడ ప్రజలకు కొమరగిరి ప్రాంతంలో స్థలాలు ఇవ్వడం సరైన విధానం కాదని, కాకినాడ నగర పరిధిలో చుట్టుపక్కల ప్రాంతాల్లో గృహాల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ ప్రైవేటు భూములు ఉన్నాయని, పేదలకు సురక్షిత ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ కార్పొరేటర్లు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా ఓటరు జాబితా నిర్వహణ తగదు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంలో ఓటరు జాబితా ప్రక్షాళన తూతూ మంత్రంగా జరుగుతున్నదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి జాబితా ప్రకారం వున్నదీ లేనిదే సమాచారం నేరుగా సేకరించడంతో కొంతమంది వ్యక్తుల వద్ద సర్వే చేసుకుని ముగిస్తున్న ధోరణి వలన ప్రయోజనం లేదన్నారు. ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ప్రయోజనాలు చేరువ కావడం లేదన్నారు. నివాసేతరుల ఓట్లు కొనసాగుతున్న దుస్థితి ప్రతి పోలింగ్ స్టేషన్ ఓటరు జాబితాలో చూడవచ్చునన్నారు. కేవలం ఫోన్ ద్వారా మాత్రమే వీటి ఆరా తీయడం తగదన్నారు. దుకాణాల్లో పనిచేసే వారి ఓట్లు వారు నివసించే ప్రదేశంతో బాటుగా పని చేస్తున్న ప్రాంతంలో కూడా రెండు చోట్ల కొనసాగుతున్న స్థితి 50శాతం వుందన్నారు. జిల్లాలోని రెండు మూడు నియోజక వర్గాల్లో ఒకే పేరు నమోదు వున్న దాఖలాలు వున్నాయన్నారు. హాస్టళ్లలో ఉంటున్న 18సంవత్సరాలు నిండిన ఎస్‌సిబిసి విద్యార్థుల పేర్లు అక్కడే ఓటరు జాబితాలో నమోదు కావడం లేదన్నారు. దీనివలన ఎస్‌సి ఓటు శాతం ఉద్దేశ్యపూర్వకంగా తగ్గుతోందన్నారు. ఓటు నమోదు అంశంపై లోకల్ కేబుల్ చానల్స్ లోనూ...రోజు వారీ పబ్లిక్ మైక్ ప్రచారంతో జేయాలన్నారు...ఇంటింటికీ కరపత్రం అందించే ప్రక్రియ చేపట్టాలని కోరారు. ప్రతి వారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

తోట త్రిమూర్తులూ మీకు సిగ్గుందా

ద్వారపూడి రోడ్డును ఎంతకాలం నెట్టుతారు..?

ఉత్తర ప్రగల్భాలు ఏమయ్యాయి

ఎమ్మెల్యే వేగుళ్ల ధ్వజం

విశాలాంధ్ర - మండపేట : మండపేట ద్వారపూడి రోడ్డును మేము కాబట్టి నిర్మిస్తున్నామని ఏదారి కాలంగా గొప్పలు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను మీకు సిగ్గుందా అని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ధ్వజమెత్తారు. అదిగో వేస్తాం ఇదిగో వేస్తామంటూ ప్రజలను ఇంకెంత కాలం మభ్య పెడతారో చెప్పి తీరాలని ఆయన ప్రశ్నించారు. ఆషాడం ముందు ఆ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసి రోడ్డును తొందరగా పూర్తి చేసి ప్రజల వెతలు తీర్చాలనే ఉద్దేశంతో హడావిడిగా భూమి పూజ చేసేశామని మరో సారి అధికారికంగా అందరితో కలిసి శంఖుస్థాపన చేస్తామని పలికిన ఉత్తర కుమారుని ప్రగల్భాలు ఏమయ్యాయని ఎమ్మెల్యే వేగుళ్ల గట్టిగా నిలదీశారు. టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన ద్వారపూడి మండపేట రోడ్డు నిర్మాణంలో తలెత్తిన తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుపై మండిపడ్డారు. ఆ రోడ్డు నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరై మూడేళ్లు అయ్యిందన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టి ఏడాది పూర్తయిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఆ రోడ్డుకు అతీగతీ లేదన్నారు. రోడ్డు మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు వందలాది మంది ప్రయాణికులు కాళ్లూ చేతులూ, వెన్నుముకలు విరగ్గొట్టుకుని ఆసుపత్రుల పాలై ఆర్థికంగా నష్టపోయినప్పటికీ చీమ కుట్టినట్టైనా లేదంటూ ఎమ్మెల్సీ తోటపై మండిపడ్డారు. ఈ దుస్థితి నుంచి ప్రజలను ఎప్పుడు విముక్తి పరుస్తారో జవాబు ఇవ్వాలన్నారు. తొందరలోనే రోడ్డు పూర్తి చేసి ముగింపు పలకక పోతే ప్రజలతో కలిసి టీడీపీ తరఫున ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని ఎమ్మెల్యే వేగుళ్ల ఈ సందర్భంగా తోటను హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ ఉంగరాల రాంబాబు, టీఎన్టీయూసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, టీడీపీ ఎస్సీ విభాగం నాయకుడు మందపల్లి దొరబాబు, నాయకులు మేడపాటి రవీంద్రారెడ్డి, వాకచర్ల గుప్తా, నామాల సత్యనారాయణ, చింతపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎంపిడివో

విశాలాంధ్ర - సీతానగరం: పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఎంపిడిఓ కె. రమేష్ అన్నారు. మండలంలో రఘుదేవ పురం గ్రామంలో గల సచివాలయం వద్ద శుక్రవారం మహా కలెక్టర్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు మొక్కలు నాటినట్లు తెలిపారు. గ్రామంలో కొత్తగా నిర్మాణం అవుతున్న ఎస్ సి, బి సి కమ్యూనిటీ హాలును పరిశీలించి త్వరితగతిన పూర్తి ప్రజలకు ఉపయోగంలోకి వచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారు కొండ పథకం అమలు తీరు పై రాపాక గ్రామ లబ్ధిదారులైన పల్లి మౌనిక, పాప రమ్యశ్రీకు ఆరోగ్య పరిస్థితుల పై అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఇళ్ల స్థలాల నిర్మాణం వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

గ్రామ పరిశుభ్రత పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - వాగ్లు : ఎస్ ఎస్ జి -2023 కు సంబంధించి చిక్కాల గ్రామపంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నల్లారి అప్పారావు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈ అజయ్ బాబు, ఈవోపి ఆర్ డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎస్.కె కాసిం, గ్రామ సర్పంచ్ కొయ్య మణి, అంగన్వాడీ కార్యకర్తలు, స్కూల్ ప్రధానోపాధ్యాయ ఆశ వర్కర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

విశాలాంధ్ర - రాజానగరం : నేటి బాలలే రేపటి పౌరులని, అటువంటి యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు అన్నారు. డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న శిక్షణ తరగతులను గ్రామగ్రామాల్లో విస్తరిస్తున్నది. మండలంలోని కొత్త తుంగ పాడులో రెండో బ్యాచ్,పాత తుంగపాడు గ్రామాల్లో ఉచిత మగ్గం శిక్షణ తరగతులను గురు,శుక్రవారాల్లో వరుసగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల పెంపకంలో తల్లి పాత్ర ఎంతో కీలకమని చెప్పారు.సెల్ ఫోన్ వల్ల మంచి,చెడు రెండు ఉన్నాయని,మంచిని కేవలం మంచికే వినియోగించాలని సూచించారు. తమ ఫౌండేషన్ ఉచితంగా అందిస్తున్న శిక్షణ తరగతులను శ్రద్ధగా నేర్చుకొని తమ కుటుంబం ఆదాయాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్ మాట్లాడుతూ సమాజంలో డబ్బు, హోదా ఉన్నవారు చాలామంది ఉంటారని, సేవా దృక్పథం మాత్రం సుంకర ఫౌండేషన్ వంటి కొంత మందికి మాత్రమే ఉంటుందని కొనియాడారు. తమ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్లు సుంకర నాగేశ్వరరావు, సుంకర వీరాస్వామిలతో కలిసి రెండు గ్రామాల్లో మగ్గం శిక్షణ పొందేందుకు వచ్చిన సుమారు 120 మంది మహిళలకు కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు గంధం కృష్ణవేణి, ఈపూరి దుర్గ, దివాన్ చెరువు, వెలుగుబంద గ్రామాల నుండి ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క పంచాయతీ ముద్దు రెండు పంచాయతీలు వద్దంటూ నినాదాలు

విశాలాంధ్ర - కొవ్వూరు రూరల్ :కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామం మేజర్ పంచాయతీ. కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వలాభం కోసం దొమ్మేరును రెండుగా విడదీయాలని కుట్ర పన్నుతున్నారు దొమ్మేరు దొమ్మేరు సవరం అనేవి వేర్వేరే తప్ప అక్కడ ఏమీ ప్రజలందరూ కలిసే ఉంటారు.ఒ అలాంటి దొమ్మేరు గ్రామాన్ని విడదీయడం అనేది సమంజసం కాదని దొమ్మేరు గ్రామ ఉపసర్పంచ్ కలగర సుబ్బారావు తెలిపారు. ఒక పంచాయతీ ముద్దు రెండు పంచాయతీలు వద్దు అని గ్రామ ప్రజలందరూ పంచాయతీని ముట్టడించి దొమ్మేరు గ్రామ కార్యదర్శి, దొమ్మేరు గ్రామ ప్రెసిడెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు జెడ్పిటిసి బండి వెంకటలక్ష్మి, దొమ్మేరు ఎంపీటీసీ వాడపల్లి వెంకట సత్యనారాయణ, ఆనపు సరోజిని, యలమర్తి శ్రీరామ్ ప్రసాద్, కలగర రంగారావు, గారపాటి శ్రీదేవి, గారపాటి రామకృష్ణ, దొమ్మేరు తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్లు , దొమ్మేరు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

మహిళా సాధికారిత టిడిపితోనే సాధ్యం

విశాలాంధ్ర - కిర్లంపూడి : మహిళా సాధికారిత టిడిపితోనే సాధ్యమని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొరిరెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో మహిళలతో గ్రామమంతా పర్యటించి చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ, మహిళా శక్తి పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో ఇంటింటికి పర్యటించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంతోనే మహిళా సాధికారిత సాధ్యం అవ్వుతుందని అన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం మహిళలకు రక్షణ కవచంగా నిలవనుందని ఈనాడు మహిళలు బయటకు వచ్చి స్వతంత్రంగా తిరిగే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలపార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, మంగ రౌతు రామకృష్ణ, కోర్పు సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్లను స్కూల్లో చేర్పించాలి

విశాలాంధ్ర - కరప : మండలంలో బడి బయట ఉండే పిల్లలను బడిలో చేర్పించే విధంగా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కే అప్పారావు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్, సిఆర్పిలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె బుల్లి కృష్ణవేణి పాల్గొని ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లకు, సిఆర్పిలకు బడిబయట ఉండే పిల్లలను వాలంటీర్ల సహాయంతో గుర్తించి వాళ్లను వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం మండలంలో 219 మంది పిల్లలు బడి బయట ఉన్నారని వారిని స్కూల్లో చేర్పించే చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

కరపలో మొబైల్ అన్న క్యాంటీన్లు

విశాలాంధ్ర - కరప : కరపలో మొబైల్ అన్న క్యాంటీన్‌ను శుక్రవారం కరప తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దేవు వెంకన్న ఆధ్వర్యంలో కటకం శెట్టి ప్రభాకర్ మినీ వ్యాన్ పై అన్న క్యాంటీన్ భోజనాలు ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పరిపాలన కాలంలో ప్రజలు ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లను తొలగించడం బాధాకరమని ఎంతోమంది పేదలు అన్న క్యాంటీన్లలో భోజనాలు చేసి ఆనందం పొందే వారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, జగ్గారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

మొక్కలను నాటాలి... వాటిని పరిరక్షించాలి

విశాలాంధ్ర - ఆలమూరు : మొక్కలను నాటి వాటిని పరిరక్షించిన నాడే అవి మనుగా మారి భవితరాలవారికి ఫలాలను అందించడంతో పాటు ప్రకృతి సమతుల్యతను కాపాడుతుందని ఆలమూరు ఎంపీపీ తోరాటి లక్ష్మణ రావు, మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీడీవో జాన్ లింకన్ అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఆలమూరు మండలం చెముడులంక ఎస్విఎస్ఎమ్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ తమ్మన సమకూర్చిన వివిధ రకాల పండ్ల జాతి మొక్కలను విద్యార్థులతో కలిసి నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలికి ప్రకృతి పున్నదని, మన జీవితంలో తొలి బాధ్యతగా మొక్కలను నాటి ప్రకృతిని రక్షించాలని అన్నారు. నేడు కాంక్రీట్ జంగిల్‌గా పట్టణాలు, గ్రామాలు రూపు దిద్దుకోవడం, వాహనాలు పెరగడంతో వాతావరణం విపరీతమైన కాలుష్యం బారిన పడడం చూస్తున్నామని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా మొక్కలు నాటి వాటి పరిరక్షణ సామాజిక బాధ్యతగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి కె.సత్యనారాయణ, ఎంఈఓ పి.సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు జీవన్ చక్రవర్తి, వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షుడు యనమదల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ తోరాటి రాంబాబు, దొండపాటి చంటి, దూలం సత్తిబాబు అడబాల వీర్రాజు, బి. వీర వెంకట్రావు, సుంకర శ్రీనివాసు, సుంకర కామరాజు, యు. సుందర్ విజయం చలపురు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థలాలు ఎక్కడో చూపించండి

విశాలాంధ్ర - సామర్లకోట : జగనన్న సురక్షలో భాగంగా సామర్లకోటలోని 15 సచివాలయం పరిధిలో వాటర్ ట్యాంకుల వద్ద మున్సిపల్ కమిషనర్ జే రామారావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు, మునిసిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి వార్డ్ కౌన్సిలర్ రెడ్డెం సుశీల దొరబాబు తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని స్థానిక నాయకుడు అయిన దవులూరి దొరబాబును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు సర్వీస్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించలేదని లబ్ధిదారులు ప్రజాప్రతినిధులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఇరుసుమల్ల సాయి, సచివాలయంల కార్యదర్శులు, సిబ్బంది లబ్ధిదారులు భారీగా పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక గాంధీనగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద గల అక్షిత హాస్పిటల్ లో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలయ్ కిరణ్ కుమార్ అధ్యక్షతన మధుమేహ వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు విశిష్ట అతిథిగా అలయన్స్ ఇంటర్నేషనల్ పిఆర్ఓ అలా వాసు శిరీష, గౌరవ అతిథిగా అలయన్స్ క్లబ్స్ వైస్ గవర్నర్ అల్లె వనం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 60 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అల్లె పెంకె గోవిందరాజు, కోశాధికారి అల్లె కొల్ల శ్రీరాములు, అల్లె మణికంఠ, అల్లె వనం ఉపేంద్రనాథ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వరద ఉధృతితో ప్రజలను సురక్షిత ప్రాంతానికి చేర్చాలి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఓ నాతి బుజ్జి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ ప్రస్తుతం వరద ఉధృతి పెరుగుతున్న కారణంగా ఎక్కడైనా ఏటిగట్టు బలహీనంగా ఉంటే వెంటనే సమాచారం అందించి అక్కడ ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించుటకు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, మరియు వాలంటీర్లు సిద్ధంగా ఉండాలని తెలియజేసారు. వరద ఉధృతి పెరుగుతున్న కారణంగా ప్రమాదం పొంచి ఉన్న ఏటిగట్లలో ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచుకోవాలని, అధికారులకు ఎప్పటికప్పుడు వరద తీవ్రత సమాచారం అందించాలని తెలియజేసారు. వర్షాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడకుండా పంచాయతీల్లో శానిటేషన్ మరియు బ్లీచింగ్ సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. పశువులకు అవసరమైన మేతను నిల్వ ఉంచుకోవలసిందిగా తెలియజేసారు. ఈ సమావేశములో ఎంపిడిఓ నాతి బుజ్జి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

విశాలాంధ్ర - పెద్దాపురం : క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక ధృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని పెద్దాపురం, గండేపల్లి మండల విద్యాశాఖాధికారులు ఇ ప్రభాకర శర్మ, రామకృష్ణారెడ్డి, కెవిరెడ్డి అన్నారు. పెద్దాపురం నవోదయ విద్యాలయలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్లస్టర్ స్థాయి బాల్ గేమ్స్ పోటీలను శుక్రవారం ఉత్సాహంగా ముగిశాయి. ఈ సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన క్రీడా పోటీల ముగింపు సభలో వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని కనపర్చాలన్నారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకుని విజయ అవకాశాలు సాధించాలన్నారు. తొలుత జ్యోతిప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం క్లస్టర్ లెవెల్ బాల్ గేమ్స్ (వాలీబాల్, హ్యాండ్బాల్, బాస్కెట్బాల్) క్రీడా పోటీలు నిర్వహించినా నవోదయ తూర్పుగోదావరి 1.2తో పాటు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, కడప, పశ్చిమ గోదావరి, గుంటూరు, యానాం నవోదయ కేంద్రాల నుంచి సుమారు 250 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో హాజరు కాగా క్లస్టర్ లెవెల్ బాల్ గేమ్స్ ఎంపిక చేశారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు రీజనల్ లెవెల్ పోటీలకు తలపడతారని పీఈటీ సత్యనారాయణ తెలిపారు. రీజనల్ లెవెల్లు విజయనగరం, కసరద, కేరళ, హవేరి, కర్నాటక నవోదయ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రామిరెడ్డి తెలిపారు.

సార్వా వరిపైర్ల పరిశీలన

విశాలాంధ్ర-మండపల్లి: ముంపు బారిన పడిన వరి పైర్లను శుక్రవారం ఏడిఎ జి.వెంకటరమణి,ఏవో ప్రేమ్‌జీనాయక్ సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు.అనంతరం మండపల్లి వ్యవసాయశాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు ఏడిఎ ఆధ్వర్యంలో ఖరీఫ్ - 2023 ఈపంట నమోదుపైశిక్షణ కార్యక్రమం జరిగింది. అధిక వర్షాలకు పొలాల్లో నీటిని బయట కు తీసిన వెంటనే బూస్టర్ డోసుగా ఎకరాకు 20 కిలోల యూరియా 15కిలో మ్యూరేట్ఆఫ్‌పొటాష్ పైర్లకు వెదజల్లాలని రైతులను చైతన్యం చేయాలన్నారు..జింకు ధాతు లోప నివారణకు ముడిజింకుని పిచికారి చేయాలని లేదాచెలామెన్ జింకును స్ప్రే చేయాలని పేర్కొన్నారు. ఎరువులు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, సబ్సిడీపై డ్రోన్లు తీసుకునేలాగా రైతులను ప్రోత్సహించాలని ఏడిఎ సూచించారు. పొలాల్లో నీటిని మళ్ళించేందుకు డ్రైనుల పరిశుభ్రపరుచుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలని వీఎఏలను కోరారు.

నీట మునిగిన వరి చేలు

విశాలాంధ్ర-పోడూరు: గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరద నీరు తోడు కావడంతో పోడూరు మండలంలోని గుమ్మలూరు వద్దిపర్రు గ్రామాల మధ్య నుండి ప్రవహించే నక్కల డ్రైను పొంగి ప్రవహిస్తుండడంతో వద్దిపర్రు నీట మునిగింది. వద్దిపర్రు లోని వరిచేలు చెరువులతోపాటు ప్రధాన రహదారులు పల్లపు వీధులు జలమయమయ్యాయి. అదేవిధంగా మండలంలోని పలు తదితర గ్రామాలనుండి వద్దిపర్రు గుమ్మలూరు మీదుగా వెళ్లే ప్రయాణికులు రహదారులు జలమయం కావటంతో ఇబ్బంది పడుతున్నారు. రెవెన్యూ అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నారు.